గ్రహస్థితి:

మేషంలో కుజుడు; వృషభంలో శుక్రుడు; కన్యలో గురుడు; వృశ్చికంలో శని, రాహువులు; మకరంలో బుధ, శుక్రులు; కుంభంలో సూర్యుడు; చంద్రుడు కన్య, తుల, వృశ్చిక, ధనుస్సులలో.

* * * *

బంగారం ధర 18, 19, 20 తేదీలలో పెరిగే అవకాశం వుంది.

వెండికి నిన్నటి నాటి ధరలు నిలకడగా వుండవు. 19, 20 తేదీలలో పెరుగుదలలో వుంది, 21, 22 తేదీలలో మందీ అవుతవి.

మేషం : [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

ఈ వారం సర్వత్ర విరుద్ధమైన పరిస్థితులు నీర్పడుతవి. ఇంటలో రకరకాలయిన చికాకులు బాధిస్తవి. మీ మాతృమూర్తి శాంతి వుండదు. డబ్బు కోసం అయిన వారితోనే మనస్పర్థలు వస్తవి. ఎంత డబ్బు వచ్చినా, ఖర్చులకు దిద్దుబాటు అసాధ్యంగా వుంటుంది. ఈ చికాకులలో మీ మనశ్శక్తిని, మీ గౌరవాన్ని నిలిపేటట్లుగా అన్నట్లుగా పిల్లల శుభకార్యాలు నెత్తిమీదికి వస్తవి. ఈ సందర్భంలో ఏమి చేయటానికీ పాలుపోక అవస్థ పడవలసి వస్తుంది. వృత్తి, వ్యాపారాలలో గౌరవం, ఆదాయం పెరుగుతవి. అయితే, శ్రమ కూడా ఎక్కువ అవుతుంది. 21, 22 తేదీలలో ధన వ్యయం; దేవ పీడ; తగవులు.

వృషభం : [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఈ వారం శ్రమ తక్కువ; లాభం, గౌరవం ఎక్కువ. బాగా యోగదాయకంగా వుంటుంది. మీకు కావలసిన సహాయం అంత మీకు కోరకుండానే కొందరు తమంతట తాము బాధ్యతపైన మీకు కలిగి చేస్తారు. ఊరు గ్రామాలలో వున్న మీకు ముఖ్యుల నుండి మనస్సుకు తృప్తిని కలిగించే వార్తలు వింటారు. ఇతరుల ఆధీనంలో వున్న డబ్బు, విలువగల ఆస్తి, వస్తువులు మొదలయిన వేటలోకి రావటం కూడా జరుగుతుంది. అప్పుల శుభ, సంతోష కార్యాలు నెరవేరుస్తారు. ఉద్యోగ, వ్యాపారాలలో అదాయం పెరగటం; హోదా పెరుగుతుంది. 17, 18 తేదీలలో ప్రయాణాలు; పాడు సజ్జన సహవాసం.

మిథునం : [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర. పునర్వసు 1, 2, 3 పా.]

కుటుంబంలో యిబ్బందులు ఎక్కువగా వుంటవి. ఆరోగ్యాలు, వాటికై విశేషంగా డబ్బు ఖర్చు కావటం ఈ మొదలయిన అశాంతి వుంటుంది. ఈ వారం చివర రోజులలో అతి ముఖ్యమైన సదవకాశం ప్రయాణాలు చేస్తారు. స్థిరాస్తి క్రయ, విక్రయ సంబంధమైన కార్యాలు ఈ వారం రెండవ భాగంలో నెరవేరుతవి. కోర్టు, క్షేత్రీయ వ్యవహారాలలో ఈ వారం అందోళన ఎక్కువ; అయితే, ప్రతికూలత జరగదు. శుభ, పుణ్య కార్యాలు జరుగుతవి గాని, కలతలు, వివాదాలు తలయెత్తుతవి. ఉద్యోగ, వ్యాపారాలు చాలా అసంతృప్తికరంగా వుంటవి. 18, 19, 20 తేదీలలో శుభ కార్యాలకై ధన వ్యయం; ప్రయాణాలు; అనారోగ్యం.

కర్కాటకం : [పునర్వసు 4 వ పాదం, పుష్య మి, శ్లేష]

మీ ఓర్పువల్ల ఈ వారం ఎంతో మేలు కలుగుతుంది. పదిమందిలో గౌరవం వృద్ధి అవుతుంది. మీరు అనుకొన్న ప్రకారంగా ఉపకారం, ధర్మ

40 సం. అనుభవము
టి. వి. రెడ్డి & కో (రిజిస్టర్డు)
బ్యాంకు, మేజారాదు, కంపెనీలకు, గ్రామపంచాయతీలకు, కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం, కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్రపాలిత ప్రాంతాలు

ప్రజాస్వామ్య విప్లవం

(8 వ పేజీ తరువాయి)

పుంది. ఇండియా ప్రభుత్వం ఆదినుంచి సాంఘిక సంస్కరణలకు సంబంధించిన శాసనాలకు అత్యధిక ప్రాధాన్యమిస్తూ వచ్చింది. చైనాలో కొమింటాంగ్‌పార్టీ పతనానికి ప్రధానకారణం సాంఘికంగా అది చొరవ తీసుకొని సంస్కరణలు చేయకపోవడమేనని ఈ సందర్భంలో గుర్తుకు తెచ్చుకోవాలి. కొమింటాంగ్‌పార్టీ నాకింగ్‌లో జాతీయ ప్రభుత్వంగా అధికారాన్ని చేపట్టిన తరువాత, చైనా పురాతన సమాజంలోని అభివృద్ధి నిరోధక శక్తులతో సంఘర్షణ చెందింది. చైనా జాతీయ నాయకుడు సన్ – యేట్ – సేన్ ప్రబోధించిన సమసమాజ లక్ష్యాలను విస్మరించింది. కొమింటాంగ్ నాయకుడు చాంగ్ – కై – షేక్ స్వయంగా ప్రాచీన చైనా సిద్ధాంతాలను ప్రబోధించడం ప్రారంభించారు. ఇండియా జాతీయ నాయకత్వం కూడా కొమింటాంగ్‌పార్టీ జాగాన్యేయవహరిస్తుందని, భూస్వాములతో చేతులు కలుపుతూవుంటే కమ్యూనిస్టులు బలపడతారు. కేవలం కమ్యూనిస్టులు, సాంఘిక విప్లవ వ్యతిరేకులు ఒకప్పుడు ఐక్యపరిస్థితి తెచ్చిపెట్టగలిగినంత బలంగా వున్నట్టు కనిపించారు. 1947–51 మధ్య దేశంలో నెలకొనిన పరిస్థితులు ఈ భావం ఈ గ్రంథకర్తకు కల్గాయి. జవాహర్‌లాల్ నెహ్రూతో మాట్లాడి చాంగ్–కై–షేక్ ప్రతి రూపాన్ని మాదగల కమ్యూనిస్టులు అభివృద్ధి చెందకూడదు.

నెహ్రూ తరువాత

ఇండియాలో ప్రజాస్వామ్యమనేది జవాహర్‌లాల్ నెహ్రూ నాయకత్వం మీద ఆధారపడి వుంటున్నదని తరచుగా చెబుతూ వుంటారు. ఆయన తరువాత, అంత ప్రతిభ కలిగిన నాయకత్వం మరొకటి లేనప్పుడు, దేశంలో ఇప్పుడున్న పోరణులు తలెత్తుతాయి కాగలవనే ఆరోపణ కూడా వుంది. ఇండియాలో నిజమైన, చక్కని ప్రాతినిధ్యాలు కలిగిన ప్రజాస్వామ్యం ప్రవర్ధమానం కావడానికి నెహ్రూ నాయకత్వం చాలవరకు కారణ మనడం నిస్సందేహం. ఆయన తరువాత, ఆయనకు వారసుడు కాగల మరో నాయకుడైనా, నెహ్రూకు వున్న బ్రహ్మాండమైన పలుకుబడిని, ప్రతిష్ఠను దేశంలో కలిగివుండడ మనేది కూడా సందేహమే. కాని ప్రజాస్వామ్యంలోవున్న గొప్ప విశేషమేమంటే, మామూలు సమయాలలో ఘనమైన నాయకత్వం అవసరం దానికి వుండదు. ప్రజాస్వామ్యమనేది ఆచరణలో రాజకీయ వికేంద్రీకరణగా వుంటుంది. నాయకత్వమనేది పెక్కుమంది మధ్య వుండిపోయిందేకాని, ఎవ్వరో ఒకరి "మహత్మ్యం" మీదను, ప్రతిష్ఠ మీదను ఆధారపడి వుండదు. అయితే క్లిష్ట సమయాలలో పలుకుబడి, ప్రతిష్ఠ కలిగిన నాయకత్వం తప్పనిసరిగా అవసరమౌతుంది. అందువల్లనే ప్రజాస్వామ్య సంస్థలు జన్మించడం కావడానికి నాయకత్వం అత్యధికంగా కలిగినవారు పెక్కుమంది కావాలేకాని, నిరంకుశమైన అధికారాలను చేజాయించగల, దక్షత కలిగిన ఏకనాయకత్వం తగదనే వాదన జరుగుతూ వుంటుంది. అందు వల్ల ఇండియాలో గత ఎనిమిది సంవత్సరాలలోను, రాష్ట్రాల స్థాయిలో, ప్రజాస్వామ్య సంస్థలను మామూలు సామర్థ్యంతో నిర్వహించగలిగిన నాయకులు తయారైనారా లేదా అన్నది మాత్రమే ఈవాదు పరిశీలించవలసి వుంటుంది. నిష్పాక్షికమైన పరిశీలకులు ఈ ప్రశ్నకు "అవును" అనే సమాధానాన్ని తప్పక చెప్పగలరు కూడా.

కనక ఇంత వరకు చెప్పిన దానిని బట్టి, కొంత వరకు దాదాపు ఒక శతాబ్దంగా బ్రిటన్ దిగుమతి చేసిన అభివృద్ధి చేసిన సంస్థలతో పోటీచేస్తున్నాడు.

బీహారునుంచి పోటీలేకుండా కాంగ్రెసుపార్టీ గెలుచుకున్న లోకసభ సీట్లలో యిది రెండవది. దర్భాంగ రిజర్వుసీటునుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రామేశ్వరసింహా పోటీలేకుండా గెలిచాడు.

శ్రీ జగజీవనరాం ఎన్నికతో దేశం మొత్తం మీద లోకసభకు పదకొండుసీట్లను పోటీలేకుండా కాంగ్రెసుపార్టీ గెలుచుకున్నది.

లోకసభకు పోటీ లేకుండా జరిగిన ఎన్నికల వివరాలు రాష్ట్రాలవారీగా యిస్తే—

ఆంధ్ర 4; మధ్యప్రదేశ్ 1; మైసూరు 2; అస్సాం 2; బీహారు 2.

అసెంబ్లీ ఎన్నికలు

మరిద్దరు మంత్రులు పోటీలేకుండా ఎన్నిక

ఇప్పటికి అందిన సమాచారాన్నిబట్టి మరి ముగ్గురు కాంగ్రెసు అభ్యర్థులు పోటీలేకుండా అసెంబ్లీలకు ఎన్నికైనారు. వీరిలో ఇద్దరుమధ్యప్రదేశ్ మంత్రులుగా వున్నారు. అందులో ఒకరు ఆరోగ్యశాఖామంత్రి రాణీ పద్మావతి. రెండవవారు సాంఘిక సంక్షేమమంత్రి గజేంద్రాం ఆనంద్.

మూడవ అభ్యర్థి రాజస్థాన్‌లోని రాయ్‌సింగ్‌నగర్ నియోజకవర్గంనుంచి ఎన్నికైన శ్రీ మన్సింగ్‌లాల్. ఈయనతో పోటీకి సిద్ధపడిన స్వతంత్ర అభ్యర్థి చివరకు రిటైర్ అయినాడు.

దేశంలోని 12 రాష్ట్రాలలో యిప్పటికి 40 అసెంబ్లీ సీట్లను కాంగ్రెసుపార్టీ గెలిచింది. కేరళలో ఒకరు, మైసూరులో ఒకరు స్వతంత్ర అభ్యర్థులు గాను, అస్సాంలో ఇద్దరు నాగజాతి ప్రతినిధులుగాను ఎన్నికైనారు కూడా.

పోటీలేకుండా రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికలు వివరాలు యిస్తే—

ఆంధ్ర 4; బొంబాయి 3; మైసూరు 8; మధ్యప్రదేశ్ 6; ఉత్తరప్రదేశ్ 5; రాజస్థాన్ 5; అస్సాం 6; మద్రాసు 3; పంజాబు, ఒరిస్సా, కేరళ, పశ్చిమ బెంగాల్‌లో ఒక్కొక్కటి.

ఇప్పటికి ఆరుగురు కాంగ్రెసు మంత్రులు అసెంబ్లీలకు పోటీలేకుండా ఎన్నికైనారు. వారిలో మధ్యప్రదేశ్ మంత్రులు ఇద్దరు, ఆంధ్రప్రదేశ్ మంత్రి ఒకరు, రాజస్థాన్ మంత్రి ఒకరు, అస్సాం మంత్రి ఒకరు, మైసూరు మంత్రి ఒకరు వున్నారు.

డాక్టర్ అజాం మృతి

మద్రాసు, ఫిబ్రవరి 15— గుంటూరులోని కంటి ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంటు సర్జన్ స్పెషలిస్టుగా పనిచేస్తున్న ఆంధ్ర ప్రముఖులు డాక్టర్ యం. ఆజం నిన్న యిక్కడ స్వర్గస్థులయారని పరమపదించారు.

ఈయన పేదసాదలకు ఉచితంగానే నేత్ర చికిత్సచేసి గౌరవము సంపాదించారు. ఈయన స్వస్థలం భీమవరం. ఈయన వయస్సు, 60 సంవత్సరాలు.

డాక్టర్ అజాం జ్యేష్ఠ పుత్రుడు శ్రీ షిరాజీ ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్, పశుపోషణ శాఖ డిప్యూటీ డైరెక్టర్.

డాక్టర్ అజాంగారి మృతికి బంధుమిత్రులు అనేకమంది విచారిస్తున్నారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 13—శ్రీ పి. వి. రామారావు శ్రీకాకుళం జిల్లాలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటుగా నియమింపబడారు.

హైదరాబాద్‌లోని నిజామియా టిబ్బీ కాలేజీలో సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ హకీమ్ పీర్ పరూక్ అలీఖాన్ పదవీకాలం పొడిగించబడింది. కొత్త వ్యక్తిని నియమించే వరకు ఆయన ప్రొఫెసర్‌గా పనిచేస్తారు.

కాకినాడలో అఫీషియేటింగ్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. సుబ్బారావుకు 22వ తేదీ వరకు సెలవు [illegible] జరిగింది. ఆయన సెలవు అవసరాలరీత్యా ఒడిశాలో పని చేస్తున్నారు.



ఇండియా ప్రభుత్వం జల, విద్యుచ్ఛక్తి, ప్లానింగ్ శాఖల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా గత 6 వ తేదీన ఢిల్లీ సమీపంలోని బాదర్‌పూర్‌లో భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యాన శిక్షణ పొందుతున్న సంఘసేవకుల సమావేశంలో ఉపన్యసించారు

లోకసభకు పోటీ లేకుండా శ్రీ జగజీవనరాం ఎన్నిక

మధ్యప్రదేశ్‌లోని ఇద్దరు మంత్రులు కూడా

బొంబాయి, ఫిబ్రవరి 15— రైల్వేమంత్రి శ్రీ జగజీవనరాం బీహారులోని ససారామ్ పార్లమెంటరీ నియోజకవర్గం రిజర్వుసీటుకు ఆయనతో పోటీకి నిలిచిన ఒకే ఒక షెడ్యూల్ తరగతుల అభ్యర్థి ఉపసంహరించుకోనడంతో పోటీ లేకుండా లోకసభకు నేడు ఎన్నికైనారు.

శ్రీ జగజీవనరాంతో పోటీకి నిలిచిన అభ్యర్థి శ్రీ యతా దుసాద్ (ఏ. ఎస్. పి.) నేడు తాను పోటీనుంచి "రిటైర్" అవుతున్నట్టు జిల్లా రిటర్నింగ్ ఆఫీసరు ముందు అఫిడావిట్ చేశారు. ఇలా "రిటైర్" కావడానికి గడువు నేటితో సమాప్తమైంది.

ఇక మిగిలిన జనరల్‌సీటులో కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ రామానుభాగ్‌సింగ్, ఇద్దరు అభ్యర్థులతో పోటీచేస్తున్నాడు.

గ్రంథ ప్రచురణలో అభివృద్ధి

చెన్నపురి గోష్ఠిలో ప్రముఖుల సూచనలు

మద్రాసు, ఫిబ్రవరి 10—గ్రంథ ప్రచురణ పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై దక్షిణ భారతపు బుక్ ఇండస్ట్రీ కౌన్సిల్, దాక్షిణాత్య నేషనల్ బుక్ ట్రస్ట్ యేర్పాటుచేసిన గోష్ఠి నేడు ఎగ్మూర్‌లో ప్రారంభమైంది. శ్రీ డి. ఎస్. కాస్త్రీగారు (సెంట్రల్ స్టాండ్ అప్ ఇండియా) మోడరేటర్‌గా వ్యవహరించారు.

శ్రీ మార్టిన్ పి. కెహన్ (న్యూయార్క్) పుస్తకాల సంపత్తికి సంబంధించిన ఆర్థిక విషయాలపై ప్రసంగిస్తూ, ఖరీదు పూర్తిగా తక్కువ, పుస్తకాల విలువకు సంబంధించిన ఎక్కువ అంశం, ఏదాది కంటె యిప్పుడు పుస్తకాల విక్రయం ఎక్కువగా వున్నదని తన అనుభవాన్నిబట్టి చెప్పగలనని, పుస్తకాలు ఎక్కువ లభ్యమౌతూవుండడ మేమి ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందడమేమి దీనికి కారణమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా గ్రామాలలోని లైబ్రరీనిమిత్తం ఎక్కువ పుస్తకాలు కొంటున్నదని, పుస్తకాలు ప్రజాబాహుళ్యానికి రుచించేవిగా వుండాలని కూడా ఆయన అన్నాడు.

"సందర్శనం పబ్లికేషన్స్" మేనేజరు శ్రీ రామారావుగారు తమ ప్రసంగంలో యిలా పేర్కొన్నారు:—"చాలకాలం పుస్తకాలను విక్రయించడానికి కాలేజీలు, పాఠశాలలు మాత్రమే కనబడేవి. గడచిన దశాబ్దంలో లైబ్రరీలకు పుస్తకాలను విక్రయించడం ప్రారంభించారు. పాఠకుల సంఖ్య యిప్పుడు క్రమంగా పెరుగుతున్నది. పుస్తకాల సరఫరా ఓపారిసాపారిగా జరగడానికి యింకా కొత్త మార్గాలను అన్వేషించవలసి వున్నది. పెక్కు కారణాల మూలంగా పుస్తకాలు పాఠకులకి చేరడంలో ఎంతో విలంబన జరుగుతున్నది. గ్రంథాల ప్రచురణ, ప్రచారం, సరఫరా విక్రయం అన్నీ సమన్వితపద్ధతిలో సాగేటట్టు చర్య గైకొనాలి."

శ్రీ ఎన్. శంకరనారాయణన్ (హిగిన్ బాథమ్స్ జనరల్ మేనేజరు) పుస్తక విక్రేతల పాత్రను గురించి మాట్లాడారు. పుస్తక విక్రయ కార్యకలాపాలలో పాలు పంచుకోవడానికి బుక్ ఇండస్ట్రీ కౌన్సిల్ శీఘ్ర గరుపే యేర్పాట్లు చెయ్యాలని ఆయన సూచించారు.

ప్రచురణ కర్తలు యెదుర్కొంటున్న పెక్కు చిక్కులనుగురించి అఖిలభారత ప్రచురణ కర్తల సమాఖ్య కార్యదర్శి శ్రీ సదానంద్ జి. భక్తాల్ వివరించారు. గ్రంథ పరిశ్రమకు సంబంధించిన అన్ని విషయాలను సమగ్రదృష్టితో పరిశీలించే నిమిత్తం "ఇండియన్ బుక్ లీగ్"ను యేర్పాటు చెయ్యాలనికూడా ఆయన సూచించారు.

(10 వ పేజీ తరువాయి)

సిఎ. ఆంవన్ (ఫిలిప్స్); డి. సి. పావ్సాక (లంక) 6–1, 6–1, 6–0; ఐ. వి. డెయిరో (ఫిలిప్స్): ఆర్. కె. బిర్మోరియా (ఇండియా) 6–2, 6–0, 6–2.

జంట పోటీలు: మొదటి రౌండ్ శ్రీమతి కె. సింగ్ (ఇండియా), శ్రీ వి. హ్యూబర్ (ఆస్ట్రియా): శ్రీమతి ఆర్. ఎస్. డేవన్, శ్రీ ఎస్. జె. డి. నరమ్ (లంక) 6–2, 6–0, 6–2.

251 పరుగులకు మైసూరు 'ఆల్ ఔట్'

రంజీట్రోఫీ పోటీలో

మద్రాసు, ఫిబ్రవరి 16—మద్రాసు–మైసూర్ క్రికెట్ జట్లకు రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న రంజీ ట్రోఫీ దక్షిణ మండలం ఫైనల్‌లో నేడుదయం మైసూర్ మొదటి ఇన్నింగ్స్‌లో 251 పరుగులకు ఆల్ ఔట్ అయింది.

నిన్న సాయంకాలం ఆట ఆపునప్పటికి మైసూర్ మొదటి ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లకు 209 పరుగులు [illegible] తీసింది. [illegible] 52, సుబ్బ 59 పరుగులు తీసి ఔట్ అ[illegible]

వ్యాసపత్రం

భక్తాంజలి

భగవంతుని సంబోధిస్తూ మధురమైన తెలుగు పదనంలో రచింపబడ్డ తొంబది రెండు నివేదనములు ఈ గ్రంథంలో పొందుపరచబడినవి. ఈ నివేదనములు కొన్నింటిలో ఆత్మీయ పదాన లక్షణమైన ప్రార్థన భావం ప్రబలంగా వుంది. మరికొన్నింటిలో దేవుని మహిమాతిశయాన్ని వర్ణించే స్తోత్రం పెచ్చుగావుంది. వేరు కొన్నింటిలో స్వమత, ఆత్మ సమర్పణ ముఖ్య లక్షణాలయిన వందన భావం ప్రాముఖ్యం వహించింది.

ఈ నివేదనములు చాలా వరకు గ్రంథకర్త అనేక సందర్భాలలో స్వయంగా రచించినవి. కొన్ని పండిత శివనాథశాస్త్రి, పండిత సీతానాథతత్వభూషణ, క్షితీంద్రనాథ ఠాకూర్ ప్రభృతుల ఆంగ్ల, వంగ రచనలకు అనువాదాలు. సర్వేశ్వరుని పుణ్యాభాగ్యం సర్వదా అనుభవించాలని, జీవిత రథాన్ని కర్మక్షేత్రంలో అతడే సారథ్యం వహించి నడిపించాలని వినీత వేదన ఈ రచన అన్నింటిలోని ముఖ్యమైన భావం. నిజానికి యిదే పరమోత్కృష్టమైన ప్రార్థన.

ఈ ప్రార్థనల స్వరూపం పీటిలో దేవుని పంపక పంపిన తీరు ఒకానొక అద్భుత సిద్ధాంతానికి గాని, మత సంప్రదాయానికిగాని పరిమితమైనవి కావు. జగదీశ్వరుడు, ప్రతి జీవుని హృదయేశ్వరుడు అయిన ఏ శక్తి ఈ నివేదనలు సమర్పించబడినవి. చైతన్యం కలిగి, ప్రార్థన అవశ్యకతను గుర్తించిన వారెల్లరు నిరభ్యంతరంగా వీటిని ఉపయోగించుకొనవచ్చు. ఇవి వివిధ మానసిక స్థితులకు ప్రతిబింబాలు. ఆయా అవస్థా విశేషాలకు అనుగుణమైన నివేదనము ఏది చదువుతున్నప్పుడు ఎవరి మట్టుకువారికి తమ కష్టం, సుఖం ఆత్మీయులకి ఆప్యాయంగా చెప్పుకుంటున్నట్టుంటుంది.

స్థితిగత సాధనలో, సామాజిక ప్రార్థనలో, సామాన్య పరిస్థితిలో విశేషసమయంలో, శుభ శుభ సందర్భాలలో ఈ నివేదనములను ఉపయోగించుకొనవచ్చు. పాఠశాలలోను, సభలలోను కార్యక్రమం ప్రారంభించడానికి ముందు యిందలి ప్రార్థన చదివి వినిపించవచ్చు.

ఈ పుస్తకంలోని "విజ్ఞప్తి"లో ప్రార్థన ఉపక్రమించడానికి ముందు అవలంబించవలసిన మానసిక వైఖరిని గురించి కొన్ని సూచనలు చెయ్యబడినవి. దాదాపు ప్రతి ప్రార్థనకు చివర పద్యమో, ప్రసక్తమో చేర్చబడినది.

మంచి కాగితంతో, చక్కని అచ్చుతో వున్నతం చూడ ముచ్చటగా వున్నది.

(గ్రంథకర్త: శ్రీ పాలపర్తి నరసింహంగారు ("ధర్మ సాధని" సంపాదకులు, ఆరండల్‌పేట, గుంటూరు) పుస్తకం వెల 12 అణాలు. ప్రతులకు శ్రీ కుతంగి జగన్నాథరావుగారు, అధ్యక్షులు, ఆంధ్ర బ్రాహ్మణ సభ, రాజమహేంద్రవరం.

—సీతారామబ్రహ్మం

దొంగా–దొర!

రచన: శ్రీ వడాల రామారావు.

సమాజంలో దొంగలు–దొరలు కూడా వున్నారు. దొంగల్లో దొరలూ వున్నారు. దొరల్లో దొంగలూ వున్నారు. దొంగలో వున్న దొరలు పరుగువాని దక్షాపనిక్యోర్వలేక తన రక్తం, జీవం ధారపోయడానికైనా వెనుదీయని త్యాగశీలురు. అయితే దొరల్లో దొంగలు అటువంటి త్యాగశీలురను "దొంగలనే" అంటారు. అలా ముద్ర వేయబడిన దొంగల్లోని దొరలను సమాజం గుర్తించలేకపోతున్నదే అన్న ఆవేదనతో శ్రీ రామారావుగారు వ్రాసిన నవల యిది.

రాజకీయాల్లో మమతలు, జాతీయోద్యమంలో ప్రవేశించి అనేకసార్లు జైలుకు వెళ్లి, జైలులో వుండగానే వ్రాసిన ఈ రచనలో వాస్తవాంశం 'శ్రద్ధ' పేరుతో ఒక ముద్రణగా అమ్ముడై, యిప్పుడు యిదివిషయ బాహుళ్యంతో "దొంగా–దొర" పేరున వెలువరించబడింది.

తెల్లవారింది మొదలు రాత్రి పరుండేవరకు ఉదరపోషణకు చేమటతో రక్తాన్ని ఓడ్చి కార్మికులకు, వారిచేత పనిచేయించుకొని లాభాలు పొందే ధనికవర్గానికి మధ్య ప్రవంచ విస్తృతంగా నిత్యం సాగే సంఘర్షణే ఈ నవలకు ప్రతిపదిక. కార్మికులకు వేతనం, సెలవులు, పనిచేసే గంటలు ముదలైన విషయాలలో యజమానులతో జేరసారాలకు ట్రేడ్ యూనియన్ విజయంవల్ల కలిగే ప్రయోజనాలను నిరూపించడం రచనకు ముఖ్యలక్ష్యంగా కనిపిస్తుంది.

ఈ విధంగా శ్రామికవర్గం శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని దారాయణ, పిల్లయ్య, మోహన్, మరి మొదలైన భిన్నతరహాలు, స్వభావాలు కల పాత్రలద్వారా సంఘం పరిస్థితి వివిధ కోణాల్లోంచి నిశితంగా పరిశీలించి సాగించిన ఈ రచనలో భాషాప్రాముఖ్యం కంటె రచయిత హృదయం నుంచి పొంగి పరవళ్ళు తొక్కిన ఆవేదనాధారమైన భావానికి ఎక్కువ ప్రాధాన్యం కనబడుతుంది.

కాపీ సైజు. 244 పేజీలు. వెల తొంబయి రూపాయలు. ప్రచురణకర్త: శ్రీ కొండుల్లి వీరమెడికమ్యు అండ్ సన్స్—శ్రీ సత్యనారాయణ బుక్ డిపో, రాజమండ్రి.

—రాధాకృష్ణ.

స్వీకారం

ఎవరికి పుట్టిన బిడ్డ?

రచన: ఉగ్రశ్రీ. సమాజ పరిస్థితులపై వ్యంగ్య రచన. పాకెట్ సైజు. 90 పేజీలు. త్రివర్ణముఖచిత్రం. వెల: అర్ధరూపాయి. ప్రచురించినది: కల్పన పబ్లికేషన్స్, 1/99. రాయపేట హైరోడ్, మైలాపూర్, మద్రాసు–4.

శిక్ష

రచన: శ్రీ ఓగేటి శివరామకృష్ణ. డిటెక్టివ్ నవల. ప్రాయశ్చిత్తం నవల కీది రెండవది. ఆర్ట్ పేపర్. త్రివర్ణ ముఖచిత్రం. పాకెట్ సైజు. 78 పేజీలు. మూల్యం ఎనిమిదణాలు. ప్రస్తిస్థానం: అచ్చమాంబా పబ్లికేషన్స్, 15, గాంధీ స్ట్రీట్. నెట్టమాంబపేట, మద్రాసు–17.

భయంకర భస్మాసుర

రచన: శ్రీ అడవేని శేషయ్య. డిటెక్టివ్ నవల. త్రివర్ణ ముఖచిత్రం. పాకెట్ సైజు. 80 పేజీలు. వెల: అర్ధ రూపాయి. ప్రచురణ: ఎం. పి. ఎస్. పబ్లికేషన్స్, 21, పెరుమాళ్ మొదలి వీధి. సైదాపేట, మద్రాసు–1.

మాంత్రికుడు

డిటెక్టివ్ నవల రచన: శ్రీ అడవేని శేషయ్య. పాకెట్ సైజు. త్రివర్ణ ముఖచిత్రం. 80 పేజీలు. వెల ఎనిమిదణాలు. ప్రచురణ: ఎం. పి. ఎస్. పబ్లికేషన్స్. 21. పెరుమాళ్ మొదలి వీధి. సైదాపేట. మద్రాసు–1.

నారీ హంతకుడు

డిటెక్టివ్ నవల. రచన: శ్రీ కృష్ణ మోహన్. పాకెట్ సైజు. త్రివర్ణ ముఖచిత్రం. 80 పేజీలు. వెల ఎనిమిదణాలు. ప్రస్తిస్థానం ఎం. పి. ఎస్. పబ్లికేషన్స్. 21. పెరుమాళ్ మొదలివీధి, సైదాపేట, మద్రాసు–1.

శ్రీ భాస్కర శతకము

(సంస్కృతము)

రచయిత: శ్రీ వెంకటాచార్యులు, ప్రచురణకర్త: 42/1, బజారురోడ్డు, నెల్లూరు, మద్రాసు–4.

వసంత రుతువుకు అందమైన జోళ్లు



ఇక్కడ కొన్ని రకాలు మాత్రమే చూపబడ్డాయి. మా స్టోరులో ఇంకను అనేక రకాలు దొరకును — మీ సమీపమునగల బాటా స్టోరుకు పోయి మీకు నచ్చినవి కొనుక్కోండి.

బాటా

Bata